నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
14 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# అశ్రునివాళి



జననం:
15-06-1948

మరణం:
13-03-2025

## కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజీ) గారు

ప్రముఖ పారిశ్రామికవేత్త

చెన్నైలో పుట్టి, గుంటూరులో క్రమశిక్షణ కలిగిన పారిశ్రామికవేత్తగా ఎదిగి,
కార్మికులతో పాటు, తోటి పారిశ్రామికవేత్తలలోనూ పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుని,
సామాజిక, దైవ సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించిన మీ జీవితం మా అందరికి ఆదర్శం..

సేవా రత్న, విద్యాదాత, అన్నదాత, స్ఫూర్తిప్రదాత

## కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజీ) గారు

అకాల మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

## కుటుంబసభ్యులు

భార్య:
పరిమళ మాణిక్యవేల్

కుమారుడు:
పర్విన్‌రాజ్ మాణిక్యవేల్

కుమార్తె:
దివ్యభారతి మాణిక్యవేల్

**BHARATHI CONSUMER CARE PRODUCT Pvt. Ltd.
Guntur**

**అంతిమయాత్ర:** ఈ రోజు (ది.14-03-2025) శుక్రవారం మధ్యాహ్నం 10/2, అరండల్‌పేట, గుంటూరులో అన్నాజీ గారి స్వగృహం నుండి అంతిమయాత్ర బయలుదేరును.




# హోలీ... ఆనంద కేళి..!

3 లో

వర్ణాలన్నీ హరివిల్లులుగా మనస్సును తాకగా....
వ్యథ లన్ని పటాపంచలై తనువును వీడగా....
మనం వేసే చిందులతో పుడమి తల్లి పరవశించగా....
మండే సూర్యుడు మబ్బుల చాటున చేరి వీక్షించగా...
ఆనందాలే రంగు నీటి జల్లులుగా దేహం మీద రాలగా....
సుగంధ భరితమైన గాలి మన అలసటను పార ద్రో లాగా...
ఈ అద్భుత దృశ్యాలకు. నింగి సాక్షిభూతంగా నిలువగా...
పంచభూతాలు మనకు సుఖ శాంతులు ఇచ్చే పర్వదినమే హోలీ..!!

- నేడు హోలీ పండుగ
- సౌందర్య యుతంగా స్వాగతం
- ఆట, పాటల ఆధ్యాత్మిక తల మేళవింపు

ఆటపాటలు, ఆధ్యాత్మికతల మేళవింపుతో ఘనంగా చేసుకునే పండగంటే హెూళీనే. పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఆనందోత్సాహాలను పంచేదీ, విభేదాలను మరపింపచేసి ఐక్యత చేకూర్చేదీ ఈ పండగే. రంగులు, ఆటలు, వసంతాలు, రాధాకృష్ణుల ఆరాధన, చంద్రునికి పూజలు- ఇలా సంబరాల వెల్లువిది.హెూళీ.. హెూళీరె రంగ్ హెూళీ.. చమకేళిరె హెూళీ..' పాట వినిపిస్తోందంటే.. రంగుల పండుగ వచ్చేసిందన్న సంకేతం. రంగులతో మెరుస్తూ, ఆటపాటలతో తుళ్లుతూ హెూళీ ఆడదాం- అనేది పాటలోని భావం. చమ్‌కే, ఖేల్‌రే- పదాల కలగలుపుతో ఏర్పడి.. వ్యవహారంలో కొన్నాళ్లకు 'చమకేళిరె'గా రూపాంతరం చెందింది. చిగురించిన చెట్లు వసంత రుతువుకి స్వాగతం పలుకుతూ కొత్త శోభను చేకూర్చే కాలమిది. ప్రకృతి సోయగాలు సరికొత్త సొగసులతో మనసుకు ఉల్లాసం కలిగిస్తుంటే.. ఆనంద సందోహాలను మోసుకొస్తుంది హెూళీ. ఈ రంగుల పండగ వ్యక్తిగతంగా ఉల్లాసాన్ని అందిస్తుంది, సామాజికంగా సత్సంబంధాలను పెంచిపోషిస్తుంది...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## ట్రిపుల్ ఎక్స్ సోప్ అధినేత మాణిక్య వేల్ మృతి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** తమిళనాడు నుంచి గుంటూరు వచ్చి త్రిబుల్ ఎక్స్ ట్రిపుల్ ఎక్స్ సోప్ అనే వ్యాపార సంస్థ ప్రారంభించి అంచలంచెలుగా గుంటూరు నగరంలో ఎదిగి ఎంతోమందికి తన సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఎన్నో దైవ,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వితరణ చేసిన మానవతవాది, పరోపకారి, సామాజిక సేవకులు, స్నేహశీలి మాణిక్వేల్ గురువారం ఆకస్మికంగా మరణించారు. అరండల్ పేట 10/2 లో ఉన్న ఆయన స్వగృహంలో హాస్పటల్ నుంచి బాడీ తీసుకువచ్చి ఉంచారు. వారి పవిత్ర ఆత్మకు మంచి సద్గతి లభించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని నగర ప్రముఖులు ఆత్మీయ నివాళులు అర్పించారు.



# పిడుగురాళ్లలో బంగారు వ్యాపారి దివాలా..!

### రూ.100 కోట్లకు కుచ్చుటోపి అని ప్రచారం
### బంగారం, మిర్చి వ్యాపారం నిర్వహణ

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణానికి చెందిన మిర్చి ఎగుమతి, దిగుమతి వ్యాపారం. బంగారం ఇంపోర్ట్ వ్యాపారి సుమారు రూ.100 కోట్లకు దివాళ తీసినట్లు పట్టణ ముచ్చట్లు వినిపిస్తున్నాయి. పట్టణ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతుందని పట్టణ వ్యాపారులు వాపోతున్నారు.కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలో నివాసముంటున్న పెరుమాళ్ళ రాజేష్ అనే వ్యాపారి గతంలో మిర్చి ఎక్స్పోర్ట్ వ్యాపారం చేసేవాడు. ఆ వ్యాపారంలో లాభాలు బాగా గడించారు. మిర్చితోపాటు బంగారు బిస్కెట్ల ఇంపోర్ట్ బిజినెస్ వ్యాపారం కూడా నిర్వహించారు. దీనికి అధిక మొత్తంలో పెట్టుబడి అవసరం కావడంతో పట్టణంలోని వ్యాపారుల నుంచి డిపాజిట్లు సేకరించినట్లు పట్టణ ప్రజల నుండి సమాచారం . ఒక్కొక్క బంగారు బిస్కెట్ సుమారు ఎనిమిదిన్నర లక్షల రూపాయలు పెట్టుబడి అవసరం. ఆ పెట్టుబడి పెట్టినా సదరు డిపాజిట్ దారుకు 45 రోజుల కాలపరిమితితో ఐదు శాతం చెల్లించే విధంగా ఒప్పందాలు చేసుకొని గత మూడు సంవత్సరాలుగా వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డిపాజిట్ దారులు అందరికీ సకాలంలో చెల్లింపులు చేస్తుండటంతో నమ్మకం ఏర్పడింది. దీంతో డిపాజిట్లు ఇచ్చే వారి సంఖ్య పట్టణంలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. ఇదే సమయంలో గుంటూరు పట్టణానికి చెందిన తులసి సీడ్స్ సంస్థ వారు ప్రతి నెల రెండు శాతం వడ్డీతో చెల్లించే విధంగా డిపాజిట్లు స్వీకరించారు. డిపాజిట్ల కు మధ్యవర్తిగా పిడుగురాళ్ల కు చెందిన వ్యాపారి మల్లికార్జునరావు ని నియమించు కోవడం జరిగింది. గత సంవత్సరం తులసి సీడ్స్ వారు డిపాజిట్లు తీసుకోవడం నిలిపి వేశారు. మధ్యవర్తిగా ఉన్న వ్యాపారి మల్లికార్జున తులసి సీడ్స్ డిపాజిట్ దారులను ఒప్పించి బంగారు వ్యాపారికి వారి డిపాజిట్ లను మరలించారు. దీంతో బంగారు వ్యాపారికి ఊహించనంత డిపాజిట్లు సమకూరాయి. బంగారు వ్యాపారి పుట్టినరోజు వేడుకలను ఒక రెస్టారెంట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ పార్టీకి సుమారు 20 లక్షలు ఖర్చు అయినట్లు సమాచారం. అంతేకాకుండా పట్టణంలోని

మిగతా 3వ పేజీలో

# మత్తు వదలరా... నిద్దుర మత్తు వదలదా..!



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని వ్యవసాయ శాఖ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లో అధికారులు రాకపోవడంతో ఆఫీసులో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు అంతేకాకుండా డ్యూటీకి రావలసిన వాళ్ళందరూ రాకపోగా వచ్చిన వాళ్లు కూడా నిద్రపోతున్న అదేవిధంగా మత్స్యశాఖ సంబంధించిన ఆఫీస్ కి అధికారులు ఎవరూ రాకపోగా అక్కడ అంటించిన పేపర్ పైన ఉన్న ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా ఎవరు ఎత్తల అటువంటి పరిస్థితి 12 గంటలు ఒకటి అవుతున్న ఆఫీసుకు తాళం తీయునటువంటి పరిస్థితులు ఇక్కడ కనపడుతున్నాయి గవర్నమెంట్ ఆఫీసులంటే నిద్రపోవడానికి అణువుగా ఉంది అనే విధంగా కనపడుతుంది దీన్ని చూస్తే ఇంటి కన్నా ఆఫీస్ మిన్న అన్న విధంగా కనపడుతున్న వైనం అదే కాకుండా వాహనాలను నిరుపయోగంగా పడి వేయడమే కాకుండా వాటిని తుప్పు పట్టే విధంగా చేయటం గవర్నమెంట్ ఆస్తులు అంటే ఇంత నిర్లక్ష్యమా అని ప్రజల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి.

# హోళీ.. ఆనంద కేళి!





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రంగులే ఔషధాలు.. శిశిరం గడిచి వసంత కాలం ఆరంభమయ్యే సమయం. వాతావరణం చలి నుంచి ఎండలకి మారే తరుణం. ఈ కాలంలో జరిగే మార్పు అనారోగ్యాలకు దారితీసే అవకాశముంది. వాటి నుంచి ఉపశమనం పొందేందుకు ఏర్పాటయ్యిందే వసంతకేళి. మొక్కల నుంచి తయారైన సహజ రంగులను చల్లుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను నివారించినట్లవుతుందని ఆయుర్వేద గ్రంథాలు చెబుతున్నాయి. చెట్ల ఆకులు, పూలు, పండ్లు, బెరడు ఇతరత్రా ప్రకృతిసిద్ధంగా తయారయ్యే రంగులు ఔషధాలుగా పనిచేస్తాయి. దీన్నే రంగుల చికిత్స అంటారు. పూర్వం రకరకాల పూలను, సహజసిద్ధమైన కుంకుమ, పసుపులను చల్లుకుని సంతోషాన్ని పంచుకునేవారని పురాణేతిహాసాలు చెబుతున్నాయి. కాలక్రమేణా పూల స్థానంలో రంగులు వచ్చాయి. వీటిని అలాగే లేదా నీళ్లలో కలిపి చల్లుకుంటారు.

**శివుని ప్రార్థించిన రతీదేవి**

పరమశివుడికి హిమవంతుడి పుత్రిక పార్వతితో వివాహం చేయాలని దేవతలు తలచారు. తపస్సు చేసుకుంటున్న శివుడి మనసును మరలించేందుకు మన్మథుణ్ణి నియోగించగా అతడు పూలబాణం ప్రయోగించాడు. కామదేవుడి వల్ల తనకు తపోభంగం కలిగిందని తెలుసుకున్న శివుడు మూడో నేత్రంతో అతణ్ణి భస్మంచేశాడు. అది తట్టుకోలేని కామదేవుడి భార్య రతీదేవి తన భర్తను బతికించమని వేడుకుంది. శివుడు అనుగ్రహించాడు కానీ శరీరం లేకుండా అనంగుడిగా జీవించేలా వరాన్ని ప్రసాదించాడు. అలా కాముడు తిరిగి బతికిన రోజు ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి కనుక కాముని పున్నమి, అనంగ పున్నమి అంటారు.

**వైకుంఠలోక ప్రాప్తి కలగాలంటే..**

హోళీని డోలో జాత్రా, దౌల్ ఉత్సవ్, డోలా పూర్ణిమ- అని కూడా పిలుస్తారు. ఈ రోజు శ్రీకృష్ణపరమాత్మణ్ణి పూజిస్తారు. డోల అంటే ఊయల. శ్రీకృష్ణుణ్ణి ఉయ్యాలలో ఉంచి ఆరాధిస్తారు కనుక 'డోలోత్సవం' అంటారు. ఊయలలో అర్చించిన గోవిందుణ్ణి దర్శించిన వారికి వైకుంఠలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. హోళీ రోజు లక్ష్మీనారాయణ వ్రతం, అశోక పూర్ణిమా వ్రతం, శయనదాన వ్రతం, శశాంక పూజ, రాధాకృష్ణుల కల్యాణం చేస్తారని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి లాంటి గ్రంథాలు తెలియజేస్తున్నాయి. మధుర మీనాక్షి తపస్సు చేసి సుందరేశ్వరస్వామిని వివాహమాడింది కూడా ఫాల్గుణ పూర్ణిమ నాడే కనుక.. ఈ రోజు ఆలయాల్లో కళ్యాణవ్రతం నిర్వహిస్తారు.

**హోళీ మొదలైందిలా..**



బృందావనంలో శ్రీకృష్ణుడు, గోపికలు వసంతకేళి ఆడేవారు. పురాణ కథను అనుసరించి.. ఒకరోజు కృష్ణుడు తల్లి యశోద వద్దకు వెళ్లి రాధ సౌందర్యాన్ని వర్ణించి ఆమె మేని రంగుకు తన ఒంటి ఛాయ పూర్తి విరుద్ధంగా ఉంది కనుక తన ప్రేమను అంగీకరించదేమోనని సందేహం వ్యక్తం చేశాడు. అప్పుడు యశోద నవ్వి.. నచ్చిన రంగును రాధ ముఖానికి పులమమని సరదాగా అంది. తల్లి సలహాతో కృష్ణుడు రాధ ముఖానికి రంగులు పులిమాడు. రాధమ్మ తానూ తగ్గేది లేదన్నట్టు కృష్ణుడి మీద రంగులు చల్లింది. అలా వసంతకేళి మొదలైంది. నాటి నుంచి బృందావనం, మధుర, నందగావ్ ప్రాంతాల్లో హోళీ సంబరాలు చేసుకోవటం ఆచారమైంది. హరియాణాలో ధూలెండి, ధులంది పేరుతో ఉత్తరప్రదేశ్‌లో లత్మార్ హోళీ పేరుతో, బెంగాల్లో బసంత ఉత్సవ్ పేరుతో వేడుకలు జరుగుతాయి

**అగ్నితో అనుబంధం**

హోళీ అంటే అగ్నితో పునీతమైందని అర్థం. ఈ పండుగ ప్రస్తావన 'స్మృతి కౌస్తుభం'లో ఉంది. ఇది రాక్షస పీడ నివారణకు సంకేతం. పౌరాణిక కథనం ప్రకారం.. ప్రహ్లాదుణ్ణి విష్ణుభక్తి నుంచి మరలించటానికి హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాల్లో సోదరి హోళికని నియోగించటం ఒకటి. ఆమె హిరణ్యకశిపుడి సోదరే. బాలుణ్ణి మంటలకు ఆహుతి చేయమని కోరగా.. ప్రహ్లాదుని ఒడిలో కూర్చోబెట్టుకొని అగ్నిలోకి దూకిందామె. విష్ణుమాయతో ప్రహ్లాదుడు రక్షణ పొందాడు కానీ హోళిక రాక్షసి చనిపోయింది. దీనికి సూచనగా హోళీ పండగకు మంటలు వేస్తారు..

# మొబైల్ పోయిందా...

**సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పోలీసులు 223 దొంగిలించబడిన సెల్ ఫోన్ లను రికవరీ చేశారు. వాటిని బాధితులకు అప్పగించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు రికవరీ చేస్తున్న సెల్ ఫోన్ లో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞాన సమూపార్జన కొరకు మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. చాలా సందర్భాల్లో ప్రజలు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏమి చేయాలో దిక్కు తోచలేని పరిస్థితుల్లో పోలీసు వారిని ఆశ్రయిస్తున్నారన్నారు. పోలీసు వారు పోయిన సెల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పోలీస్ వారు వాటిని వెతికి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేకుండా బాధితులకు అందజేస్తున్నారు. ఎవరైనా ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఎడల వెంటనే సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) జె.వి.సంతోష్, డీఎస్పీలు నాగేశ్వరరావు , హనుమంతరావు , జగదీష్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో బంగారు వ్యాపారి దివాలా..!

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయాలకు సుమారు 50 లక్షల రూపాయల మేర వెండి ఆభరణాలు దానం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో బెంగళూరుకు చెందిన సినీనటి రమ్యారావు దుబాయ్ నుంచి బంగారు బిస్కెట్లు తీసుకొని వస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుబడిన విషయం విధితమే. ఆ వ్యాపారంలో పిడుగురాళ్ల కు చెందిన వ్యాపారికీ సంబంధాలు ఉన్నట్లు సమాచారం. బెంగళూరు కేసు అనంతరం బంగారు వ్యాపారి అజ్ఞాతంలోకి పోవడంతో పట్టణములోని డిపాజిట్ దారులు అందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇప్పటివరకు వ్యాపారి పిడుగురాళ్లకు చేరుకోకపోవటంతో డిపాజిట్ దారుల నెత్తిన బండ పెట్టినట్లయినది. సుమారు 100 కోట్ల రూపాయల వరకు డిపాజిట్ చేసినట్లు డిపాజిట్ దారులు తమ డబ్బులు త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లు వాపోతున్నారు. ఇదే సమయంలో బంగారు వ్యాపారి దుబాయ్ నుంచి వాయిస్ మెసేజ్ ద్వారా తాను దుబాయిలో ఉన్నానని, తన వ్యాపారంలో అనుకోని సమస్యలు ఉత్పన్నం కావడం మూలంగా అంత ధనం సర్దుబాటు కాలేదని, రెండు మూడు నెలల కాలంలో బాకీదారులందరికీ తిరిగి డబ్బు చెల్లిస్తానని రికార్డ్ వాయిస్ మెసేజ్ ను తమ ఖాతాదారులకు బుధవారం పంపించినట్లు సమాచారం.పట్టణ ప్రజలు మాత్రం ఈ వ్యవహారం పట్ల ఏ నలుగురు కూడినా చర్చోప చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పట్టణంలోని ప్రముఖ ఎరువుల వ్యాపారి, మరొక రియల్ ఎస్టేట్ వ్యాపారి దివాలా తీసే పరిస్థితులు ఉన్నాయని పుకార్లు షికారు చేస్తున్నాయి.

# సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందిన వారి వివరాలు ఇవ్వండి

**పల్నాడు జిల్లా ఎంపీ లావు, కలెక్టర్ బ్యాంకు అధికారులకు ఆదేశం**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పలు సక్షేమ పథకాలు ఎంత మంది లబ్ది దారులుకు, ఎ ఎ బ్యాంకు ఎంత రుణాలు ఇచ్చాయో సవివరముగా నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ,పి.అరుణ్ బాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు. లావు శ్రీకృష్ణ దేవరాయులు సంబందిత లీడ్ డిస్ట్రిక్ట్ మానేజరు. రాం ప్రసాద్ ని కోరారు. గురువారం స్థానిక కలెక్టర్ కర్యాలయములో యస్.ఆర్.సంకరన్ వీడియొ కాన్ఫరెన్స్ హాలులో డిసంబర్-2024 త్రైమాసికానికి సంబంధించి డి.సి.సి (డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటి) మరియు డి.యల్.ఆర్.సి(డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటి) పై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు లగా మండలాల్లో కూడా ఒక బ్యాంక్ ఉండాలన్నారు. తద్వారా మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని లబ్ది దారులకు సులబంగా పథకాల పై అవగాహన కలిగించి లబ్ది చెకూర వచ్చని అభిప్రాయ పడ్డారు. పి.యం.జే.జే. వై, పి.యం.జన.ధన యోజన వంటి పదకాలలో ఎన్ని యాక్టివ్ గా ఉన్నాయి, ఎన్ని ఇన్ యాక్టివ్ గా ఉన్నాయి వివారాలు అడిగి తెలుసుకున్నారు. విశ్వ కర్మ యోజన పథకం క్రింద శిక్షణ పొందిన వారందరికీ రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. అంతే కాకుండా ఒక లైజేన్ ఆఫీసర్ నియామకముతో పాగి బ్యాంక్ అధికారులు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకర్లు తమ తమ పరిధిలో వ్యవసాయ పొలాల్లో రోడ్లు వేయుటకు సి.యస్.ఆర్ నిధులు అందించేలా చూడాలన్నారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్..టి.మాధురి తొలుత సమావేశం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం లీడి డిస్ట్రిక్ట్ మేనేజర్ రాం ప్రసాద్ డిసంబర్-2024 నాటి త్రైమాసిక నివేదికను పి.పి.టి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమములో ఆర్.బి.ఐ అధికారి సి.హెచ్ .నవీన్, నాబార్డు డి.డి.యం సి.శరత్ బాబు, వివిధ బ్యాంకుల కో-ఆర్డ నేటర్లు పాల్గొన్నారు.

# మొల్ల మాంబ జీవితం ఆదర్శనీయం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కవియత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ శ్రీ పి అరుణ్ బాబు అన్నారు. గురువారం ఉదయం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలులో కవియిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారం గా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసి ఉందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా కేవలం ఐదు రోజులలో రచించిన గొప్ప కవి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారని అన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం స్టాంప్ కూడా రిలీజ్ చేసిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కుమ్మరి నాయకుల కోరిన విధంగా ప్రభుత్వ నియమ నిబంధన అనుసరించి మట్టిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు. మట్టిని ఎవరు తీసుకెళ్తున్నారు అనేదానిపై నిగా ఉంచాలని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , జిల్లా రెవిన్యూ అధికారి మురళి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు పలువురు సంఘ నాయకులు శ్రీనివా సులు, బసవేశ్వర రావు, వెంకయ్య, వెంకటేశ్వర్లు, మంగమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మొల్ల రామాయణం నేటి తరానికి దిక్సూచి

- ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి
- హాజరైన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

సంస్కృతంలో వాల్మీకి రాసిన రామాయణాన్ని అందరికీ అర్థమయ్యే రీతిలో సరళమైన తెలుగు భాషలో అనువాదం చేసిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ముందుగా మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ కవయిత్రి మొల్ల రాసిన రామాయణం ఎంతగానో ప్రాచుర్యంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఆమె సంకల్పాన్ని స్మరించుకొనేలా రాష్ట్ర వ్యాప్తంగా జయంతి ఉత్సవాలను అధికారికంగా జరిపేందుకు నాటి సీఎం జగన్ ప్రత్యేక జీవో తెచ్చారని గుర్తు చేశారు. నేటి తరానికి మొల్లమాంబ అనువదించిన రామాయణం దిక్సూచి అని చెప్పారు. పూర్వికుల మూలాలను యువతకు అందించడమే మన కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు వేముల శివ, రాజారపు శ్రీనివాసరావు, గుమ్మడిదల శివకుమార్ ,కందుకూరి అశోక్, బెజ్జంకి శ్రీనివాసులు, బండి రత్తయ్య పాల్గొన్నారు.

# వైసీపీ లీగల్ సెల్ ఆఫీసు ప్రారంభం

- పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలుగా రోళ్ల మాధవి
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలు, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ.. వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులు పడుతున్నారని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇంఛార్జి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. అధికార పార్టీ అరాచకాలు నుంచి న్యాయపరమైన పోరాటం చేయటానికా వైసీపీ తరపున లీగల్ సెల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. లీగల్ సెల్ అధ్యక్షురాలు, బార్ కౌన్సిల్ సభ్యురాలైన రోళ్ల మాధవి నేతృత్వంలో జరగడం సంతోషం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలో ఎవరైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని అక్రమ కేసులు ఎదుర్కొంటున్నా, అక్రమ నిర్బంధంలో ఉన్నవారు ఎవరైనా , ఈ లీగల్ సెల్ కార్యాలయాన్ని సంప్రదించి న్యాయ సహాయం పొందవచ్చని సూచించారు. పల్నాడు జిల్లాకు ఈ లీగల్ సెల్ ఆఫీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తెలియజేశారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబ, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

# వైకాపా మద్యం కుంభకోణంపై ఈడీ విచారణకు ఆదేశించాలి: చీఫ్ విప్ జీవీ

## జగన్ అక్రమంగా దోచిన వేలకోట్లు రికవరీ చేసి ప్రజలకు ఖర్చుపెట్టాలి: జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా ప్రభుత్వంలో మద్యం అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ – ఈడీ విచారణకు ఆదేశించాలని, జగన్ దోచుకున్న రూ.వేల కోట్లు రికవరీ చేసి ప్రజలకే ఖర్చు పెట్టాలన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. చత్తీస్‌గఢ్, దిల్లీ కంటే 10 రెట్లు ఎక్కువ స్థాయిలో ఏపీలో మద్యం కుంభకోణం చోటుచేసుకుందన్న ఆయన, అందుకు కారణమైన ప్రతిఒక్కరిపై చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాని కోరారు. గురువారం ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చలో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ మద్యపాలన నిషేధం చేస్తామనే హామీతో అధికారంలోకి వచ్చి అదే మద్యంలో వేలకో ట్లు దోచుకున్న ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. జే్బ్రాండ్ల మద్యంతో వైకాపా నాయకులు ప్రజల ప్రాణాలు తీశారని, అవినీతి, దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్లు అయ్యార న్నారు. ప్రజల ప్రాణాలు, ప్రజల ఆరోగ్యంపై అతి దుర్మార్గంగా వ్యాపారం చేశారని ధ్వజమెత్తారు. నాసిరకం మద్యం తాగి 40లక్షలమంది ఆస్పత్రి



పాలయ్యారని, లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. కొందరు ఇళ్లు, ఆస్తులు అమ్ముకున్నారని వాపోయారు. 33వేలమంది ప్రాణాలు కోల్పోయారని, ఆ విధ్వంసానికి కారణమైన వారందరిపై బెల్టు తీయాల్సిందేనని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సీఐడీ దర్యాప్తులో రూ. 3,500 కోట్లకు పైగా అవినీతికి ప్రాథమిక ఆధారాలు దొరికాయని,, ఆ దిశగా మరింతలోతుగా తవ్వాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో క్వాలిటీ మద్యం క్వార్టర్ రూ.99 ఉంటే నాడు నాసిరకం మద్యం క్వార్టర్ రూ. 230 వరకు అమ్మారని, బెల్ట్‌షాపుల్లో మళ్లీ రూ.50 అదనంగా బాదారని గుర్తు చేశారు. డిజిటల్ లావాదేవీలు అనుమతించకుండా తాడేపల్లి ప్యాలెస్ లోకి గుట్టలుగా బ్లాక్ మనీ పోగు చేసుకున్నారని, వాటిని లెక్కపెట్టడానికే రోజుకు 29 కౌంటింగ్ యంత్రాలు, 200మం ది సిబ్బంది పని చేసేవారన్నారు. అంతర్జాతీయ బ్రాండ్లు ఉంటే నాసిరకం మద్యం తాగరని, పెద్ద బ్రాండ్లను కూడా అడ్డుకున్నారన్నారు. జే-బ్రాండ్ల మద్యం ప్రాణాంతకం అని పక్క రాష్ట్రాలు ఏపీ బ్రాండ్లను నిషేధించిన దుస్థితి తెచ్చారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మార్చుతున్నామన్నారు. 90శాతం వరకు బెల్టు షాపులను కూడా కట్టడి చేసినట్లు తెలిపారు. అయితే నూతన మద్యం విధానంలో 20% కమిషన్ వస్తుందని టెండర్లు వేసిన వారంతా ప్రస్తుత ం ఇబ్బందులు పడుతున్నారని, ఆ విషయంలో ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. గీత కార్మికులకు 10% కోటాతో 349 దుకాణాలు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

# పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

## - డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ వెల్లడి





పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: ఈనెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యం కల్పిస్తున్నట్లు పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ గురువారం తెలిపారు. విద్యార్థులు ఎటువంటి బస్సు పాసు లేకుండానే కేవలం వారి టెన్త్ క్లాస్ హాల్ టికెట్ చూపించి ఈ ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చు అన్నారు. పరీక్షల సందర్భంగా పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో నుండి వివిధ ప్రాంతాలకు అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# వినుకొండ మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన ప్రజా వేదిక



వినుకొండ మేజర్ న్యూస్ వినుకొండ మండలంలో 16 విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నందు ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలో జరిగినది ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి హాజరై 26 గ్రామపంచాయతీల సోషల్ ఆడిట్ బృందం తీసుకొచ్చినటువంటి అంశాలను పరిశీలించి ఉపాధి సిబ్బంది తోటి వాటి మీద నిర్ణయాలు తీసుకోవడం జరిగినది వీటిల్లో పెనాల్టీలు కింద 48000అమౌంటు విధించడం జరిగింది రికవరీ 400858విధించడం జరిగింది .ఏపిడి ఎంక్వయిరీ కొన్ని అంశాలను వేయటం 58876 జరిగిందిగ్రామ సభల్లో కూలీలు తెలియపరచిన దానిమీద 96227 అమౌంట్ ని డ్రాప్ చేయడం జరిగింది.రైతులు వేసుకున్నటువంటి రైతులను తిరిగి మొక్కలు నాటించాలని రోడ్డు సైడ్ నాటిన మొక్కలను తిరిగి నాటించాలని 1047594 పండ్ల తోటలు మొక్కలు నాటించాలి అని తెలియపరచి సామాజిక తనిఖీ మొత్తం గుర్తించిన అంశాలు 1592679 /- జరిగిందని ఇట్టి విషయం తమరికి తెలియపరచుకొనుచున్నాము.


# బోధి పాఠశాలలో హెూలీ సంబరాలు

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువులోని బోధి పాఠశాలలో హెూలీ పండుగను ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. మొత్తం క్యాంపస్ రంగులతో కళకళలాడింది, విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు. స్కూల్ యాజమాన్యం ఈ వేడుకలు శుభ్రత, సురక్షితత నిబంధనలకు లోబడి నిర్వహించారు. బోధి పాఠశాల లో హెూలీ సంబరాలు అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని అందించాయి. రంగులతో మెరుస్తూ, చిరునవ్వులతో, ఉల్లాసంతో, ఉత్సాహంతో హెూలీ వేడుకలు ముగిశాయి. పాఠశాల డైరెక్టర్ కళ్యాణ్ రామ్ అందరికి హెూలీ శుభాకాంక్షలు తెలియ చేశారు. పాఠశాల యాజమాన్యం అందరికి స్వీట్స్ పంచారు.



# వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం

గుంటూర్ మేజర్ న్యూస్ : సైలెంట్ కిల్లర్‌గా వ్యాపిస్తున్న కిడ్నీ సంబంధ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, తరచూ కిడ్నీ వైద్య సంబంధ పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ వి శరత్ చంద్ర, కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ పెంట్యాల శ్రీకాంత్ లు తెలిపారు. ప్రాథమిక దశలోనే కిడ్నీ సంబంధ వ్యాధులను గుర్తించడం వల్ల క్రానిక్ కిడ్నీ జబ్బుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు అని అన్నారు. వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా గురువారం మంగళ దాస్ నగర్ లోని కిమ్స్ హాస్పిటల్లో నిర్వహించిన ఉచిత మెగా కిడ్నీ వైద్య శిబిరంలో కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ వి శరత్ చంద్ర, కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ పెంట్యాల శ్రీకాంత్ లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 10 మందిలో ఒకరు దీర్ఘకాలిక కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడుతుంటే మన దేశంలో 10 లక్షల మందిలో 800 మంది కిడ్నీ జబ్బులతో బాధపడుతున్నారని వివరించారు. క్రానిక్ కిడ్నీ జబ్బులతో 150 నుంచి 200 మంది బాధపడుతున్నట్టు గణాంకాలు చెప్తున్నాయని డాక్టర్లు తెలిపారు. వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ “ మీ కిడ్నీలు బాగున్నాయా ముందుగానే గుర్తించండి, కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడండి” అనే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ థీమ్ తో గుంటూరు కిమ్స్ ఇక హాస్పిటల్ లో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం నిర్వహించి జి ఆర్ బి ఎస్, సీరం క్రియాటిన్ కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ పరీక్షలు నిర్వహించి నెఫ్రాలజీ యూరాలజీ డాక్టర్ల కన్సల్టెన్సీ సేవలను ఉచితంగా అందజేస్తున్నామన్నారు.



వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపులను వంద మందికి పైగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.

## జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవాని విజయవంతం చేయండి మండల అధ్యక్షులు- బత్తిని శ్రీనివాసరావు



నకరికల్లు మేజర్ న్యూస్

మార్చి 14 పిఠాపురంలోని చిత్రాడ వద్ద జరిగే జనసేన పార్టీ 12 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఎన్నో కష్టనష్టాల్లో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు నాయకులకు వారందరికీ నా తరపున శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను 12 సంవత్సరాలు ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుం దని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క నాయకులు ఈ యొక్క కార్యక్రమాన్ని పాల్గొని విజయ వంతం చేసి మన నాయకుడికి జాతీయస్థాయిలో ఇంకా మంచి పేరును తీసుకొచ్చే విధంగా విజయవంతం చేయాలని జనసేన పార్టీ నకరికల్లు మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.క్రమశిక్షణతో భారీ ఎత్తున మండలంలోని జనసైనికులు వీరామహిళలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. తిరిగి వచ్చేటప్పుడు అందరూ జాగ్రత్తగా ఇంటికి వెళ్ళాలని ఆయన తెలిపారు. బత్తిన శ్రీనివాసరావు తెలిపారు

## పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధం ..

### - పట్టణ కమిషనర్ పి.శ్రీధర్



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పురపాలక సంఘం పట్టణ పరిధి లోని వ్యాపారస్తులకు, దుకాణదారులకు, తోపుడు బండ్లపై వ్యాపారం చేయు వారికి, ప్రజలకు మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్ విజ్ఞప్తి ప్రభుత్వం వారు రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్గులు (120 మైక్రోన్స్ కన్నా తక్కువ) సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించుచూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మెమో నెం:3977812/యు.బి.యస్ 2020 తేది.06-04-2022 తో యల్.ఆర్. నం. 01/ఎపిపిసిబి / బిఎస్ యుపి/2019, తేది. 22-02-2022ఆఫ్ ది నెంబర్ సెక్రటరీ, ఎపిపిసిబి విజయవాడ ద్వారా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. పైన తెలిపిన నియమ నిబంధనలు పిడుగురాళ్ల పురపాలక పట్టణంలో అమలులో ఉన్నది. కావున పిడుగురాళ్ల పురపాలక సంఘ పరిధిలో ప్లాస్టిక్ వాడకమను నిషేధించుటకు పి డబ్ల్యూ యం - ఆర్ యు ఎల్ ఈ యస్ - 2016 ప్రకారము చేయబడిన నియమ నిబంధనలు కఠినముగా అమల పరుచుటకై పురపాలక, సచివాలయ సిబ్బందితో నిఘా బృందములు ఏర్పాటు చేయడమైనది. ఈ నిషేధమును ఉల్లంఘించిన వ్యాపారస్తులకు, దుకాణ దారు లకు, తోపుడు బండ్లపై వ్యాపారం చేయు వారికి 500/- నుండి 25000/- వరకు పెనాల్టీ విధించబడును, నిషేధించిన ప్లాస్టిక్ ఐటమ్స్ సీజ్ చేయబడును. ఈ నిషేధము ఉల్లంఘించిన వారిని ఎన్విరాన్మెంట్ (ప్రొటెక్షన్) యాక్ట్,1986 ప్రకారం ప్రాసిక్యూషన్ చేయబడునని పిడుగురాళ్ల పట్టణ కమిషనర్ పి. శ్రీధర్ తెలిపారు.

## జాతీయ రహదారీ వెంబడి వ్యర్థాలను తొలగించండి

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారీ వెంబడి వ్యర్థాలను తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు బయాలజిస్ట్ రామారావు నేతృత్వంలో కాకాని జంక్షన్ నుండి బుడంపాడు జంక్షన్ వరకు కార్మికులు జాతీయ రహదారి వెంబడి ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలు గుట్టలుగా ఉంటున్నాయని, రాత్రి సమయాల్లో వ్యర్థాలను వేసే వారిని గుర్తించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యర్థాలకు కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతుందన్నారు. కనుక ప్రజలు కూడా సహకరించి, వ్యర్థాలను రహదారి వెంబడి వేయకుండా సహకరించాలని కోరారు.

# అన్న క్యాంటీన్లలో గ్రీనరీ, పరిశుభ్రత ప్రాధాన్యత

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:

అన్న క్యాంటీన్లలో గ్రీనరీ, పరిశుభ్రత ఉండేలా అక్షయ పాత్ర, ఇంజినీరింగ్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం పల్నాడు బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల పరిసరాల్లో పచ్చదనం పెంపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పల్నాడు బస్టాండ్ దగ్గరలోని క్యాంటీన్ వద్ద వారం రోజుల్లో ఉన్న ఫ్లోర్ మరమత్తులు పూర్తి చేయాలని ఏఈని ఆదేశించారు. పరిసరాల్లో ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు. ప్రజలు క్యాంటీన్ లో అందే ఆహారంపై తమ



అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియ చేయవచ్చన్నారు.

## మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు

### ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా



గుంటూరు మేజర్ న్యూస్ :

మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జరిగిన బహుమతి ప్రధానోత్స సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు సమావేశానికి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ కూచిపూడి మోహన్ రావు అధ్యక్షత వహించారు చైర్పర్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి మోడీ మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు సమాజంలో మహిళలు పాత్ర చాలా కీలకమైందని వెల్లడించారు ప్రతి రంగంలోనూ మహిళలు ఎదగటం తనకు ఆనందం కలిగిస్తుంది అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కు కల్పించిన మహానుభావుడని చెప్పారు. సీఈఓ జ్యోతిబసు మాట్లాడుతూ మహిళలకు పార్లమెంటు శాసన సభలలో ఇంకా సీట్లు పెంచాలని కోరారు పంచాయతీరాజ్ జిల్లా కోఆర్డినేటర్ పద్మ రాణి మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో మహిళలు ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆటలు పోటీల్లో గెలుపొందిన మహిళలకు అతిథులు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన మహిళ ఉద్యోగిని ఉష దేవిని జడ్పీ చైర్మన్ అభినందించారు కార్యక్రమంలో పలువురు ఏవోలు ఉద్యోగులు ప్రసంగించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 3 చెక్కులను పంపిణీ చేసిన కూటమి నాయకులు



మంగళగిరి మేజర్ న్యూస్:

నగరంలోని పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సాదు దుర్గాదేవి కి 4,68,978, రూపాయల చెక్కును, కొండపల్లి శ్రీలక్ష్మి కి 3,60,574 రూపాయల చెక్కును, మేదరమెట్ల వేంకటేశ్వరావుకి 30,000 రూపా యల చెక్కులను కూటమి నాయకులు గురువారం అందజేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి స్థానిక శాసనసభ్యులు నారాలోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోటపార్ధసారధి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య,సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు నడపన దుర్గారావు, జాలాది సందీప్, కంచర్ల బద్రి, చింతల ఏడుకొండలు, నాగేశ్వరావు, నాగమణి, భరత్, బొర్రా శ్రీకాంత్, ఏసు, ముప్ప వరపు శ్రీనివాసరావు, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పై సమీక్ష సమావేశం - ఎంపీడీవో



నూజెండ్ల మేజర్ న్యూస్:- మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులను వేగవంతం చేసి ప్రతిరోజు ఎక్కువమంది ఉపాధి పనులు చేసే విధంగా ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక్కొక్క ఫీల్డ్ అసిస్టెంట్ 15 వ్యవసాయ నీటి కుంటలను తీపించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఆంజనేయరాజు, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్ రెడ్డి సతీష్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కడితో మొదలై ఉప్పెనలా సాగిన జనసేన ప్రస్థానం

### - జయ జయ హే జయకేతనం పోస్టర్లను ఆవిష్కరణ

### - జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

గుంటూరు మేజర్ న్యూస్:

దేశ రాజకీయ చరిత్రలోనే పోటీ చేసిన ప్రతీ చోటా చారిత్రాత్మక విజయాన్ని అందుకున్న జనసేన పార్టీ పన్నెండవ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోయేలా జరగనుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రాష్ట్రం నుంచే కాక విదేశాల నుంచి సైతం జనసేన శ్రేణులు ఈ మహాత్కార్యంలో భాగస్వామ్యులు అయ్యేందుకు పిఠాపురం దారిపట్టాయన్నారు. శు క్రవారం జరగనున్న ఆవిర్భావ సభకు పవన్ కళ్యాణ్ జయకేతనం అని పేరు పెట్టిన నేపథ్యంలో



జయ జయ హే జయకేతనం పోస్టర్లను స్థానిక శ్రీనివాసరావుతోటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఇల్లేమో దూరం, దారంతా గతుకులు, అసలే చీకటి అయినా గుండె నిండా దైర్యం ఉందంటూ పవన్ కళ్యాణ్ వేసిన ఒక్క అడుగుతో మొదలైన జనసేన ప్రస్థానం నేడు ఉప్పెనలా మారిందన్నారు. రాజకీయాలకు పనికిరాడు అన్న స్థాయి నుంచి దేశ రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన స్థాయికి ఎదిగిన పవన్ కళ్యాణ్ ప్రజలు మెచ్చిన మహా నాయకుడిగా వినుతికె క్కటం తెలుగు ప్రజలందరికి గర్వకారణమ న్నారు. దేశ రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో గొప్ప నేత పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీలో సభ్యుడిగా ఉండటం, పవన్ కళ్యాణ్ బాటలో నడవటం ఎంతో గర్వకారణమని ఆళ్ళ హరి పేర్కొన్నారు.కార్యక్రమంలో జనసేన నగర నాయకులు మెహబూబ్ బాషా, కొత్తకోట ప్రసాద్, కోలా అంజి, వడ్డె సుబ్బారావు , నందూరి స్వామి, స్టూడియో బాలాజీ , తాడికొండ శ్రీని వాస్, అలా కాసులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన వివిఐటి రంగస్థల వేడుక (థియేటర్స్ డే)



పెదకాకాని,మేజర్ న్యూస్ :- వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నందు నిర్వహించిన థియేటర్స్ డే వేడుక వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ వినోదం, విజ్ఞానం మేళవింపుతో వివిఐటి విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు అలరించాయి. ఈ వేడుక నందు విభాగాల వారీగా ప్రదర్శించిన 8నాటికలను విద్యార్థులు వారి వేషధారణ, హావభావాలతో రక్తికట్టించారు. ఈకార్యక్రమానికి వర్ధమాన నటుడు, రంగస్థల యువ దర్శకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ నందీపురస్కార గ్రహీత రౌతు వాసుదేవరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా విజేతలకు వివిఐటి చైర్మన్ వాస్ రెడ్డి విద్యాసాగర్ బహుమతులు అందజేసారు. కలలు, ఆశయాలు అందుకునే క్రమంలో ఓ కుటుంబంలో తండ్రి కొడుకుల మధ్య ఏర్పడే అపోహల నేపథ్యంలో ఈఈఈ విద్యార్థులు రూపొందించిన కుటుంబ కథ అవును మా నాన్నరైతే ప్రథమ బహుమతి అందుకోగా, రియలెస్టేట్ రంగంలో వినూత్న పోకడలను తెలుపుతూ హాస్యరూపంలో మెకానికల్ విద్యార్థులు ప్రదర్శించిన పుష్పవల్లి నిలయం ద్వితీయ బహుమతి అందుకుంది. ఆచారలు మనిషి లోని మంచితనాన్ని చంపివేయకూడదంటూ ఈసీఈ విద్యార్థులు రూపొందించిన ఓ ఊరు కథ కార్తీక దీపం ప్రత్యేక బహుమతి అందుకుంది. సామాజిక మాధ్యమాలలో పోస్టులు ఇతరుల పై ఏవిధంగా ప్రభావం చూపుతున్నాయో తెలుపుతూ ఐటి విద్యార్థులు ప్రదర్శించిన కలియుగం సార్థం, అహంకారంతో మనిషి ఏవిధంగా రూపాంతరం చెందుతాడో తెలుపుతూ ఎస్ అండ్ హెచ్ విధాగం ప్రదర్శించిన విముక్తి ధనం బంధాల మధ్య ఏవిధంగా కలహాలు తెస్తుందో తెలుపుతూ సిఎస్ఈ విభాగం ప్రదర్శించిన జగన్నాటకం కంప్యూటర్ సైన్స్ స్పెషలైజేషన్స్ విద్యార్థులు ప్రదర్శించిన బానిసత్వాన్ని అంగీకరించని ఓ ధైర్యవంతుడి కథ రామయ్య రాజ్యం ధర్మానిదే గెలుపు అంటూ సివిల్ విద్యార్థులు ప్రదర్శించిన యుగ ధర్మం వంటి విభిన్ననాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. కార్యక్రములో ప్రిన్సిపాల్ డా. వై. మల్లికార్జునరెడ్డి, అకడమిక్స్ డీన్ డా.కె. గిరిబాబు, అడ్మిన్ డీన్ డా.ఎన్. కుమారస్వామి, థియేటర్స్ డే సమన్వయకర్త షేక్. రసూల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్



గుంటూరు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అవుతున్నప్పటికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, ప్రజలను పట్టించుకోవట్లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ వల్లూరు భార్గవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. వారిని ఘన స్వాగతం పలికి ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రజలు 151సీట్లు ఇస్తే ఏ విధంగా విఫలమైందో ఈ నాడు కూటమి ప్రభుత్వం కి 161 సీట్లు ఇస్తే దానికి రెండు అంతలు విఫలం అయింది అన్నారు. ఎలక్షన్ ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆఫీస్ ఇన్చార్జి బిల్లా సునీల్,ఏపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ్ కుమార్, పశ్చిమ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ రాచకొండ జాన్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నల వెంకటరెడ్డి, తమ్మిశెట్టి మోహన్ రావు, బొట్ల బ్రహ్మయ్య, వాల్మీకి శ్రీనివాసరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, రవిచంద్ర, బుర్ర మంగయ్య, పరిశుద్ధ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కెఎల్ యు విద్యార్థికి భారతీయ అమృత్ మహోత్సవ్ - 2025 అంతర్జాతీయ స్థాయి అవార్డు



తాడేపల్లి, మేజర్ న్యూస్: వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఫార్మశీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జాంబీయాకు చెందిన మోజెస్ అనే విద్యార్థి భారతీయ అమృత్ మహోత్సవ్ -2025 అవార్డుకు ఎంపికైనట్లు సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్ గురువారం తెలిపారు. ముంబైలోని అంధేరీ వెస్ట్‌లో ఈ నెల 13న షీబా మీడియా వర్క్‌షాప్ వారు ఫ్యాషన్ షో పోటీలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించారు. ముంబై హస్టల్ ఎడిటర్ దిల్షాద్ ఎస్. ఖాన్, ప్రముఖ సెలబ్రిటీ యాంకర్, మిస్ ఇండియా, నటి, టివి టాక్ షో హోస్ట్ సిమ్రాన్ అహూజా తో సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయి విజేతలకు అవార్డులను ప్రధానం చేశారని ఆయన తెలిపారు. కెఎల్ సాక్ విభాగంలోని ఫ్యాషన్ క్లబ్ కు చెందిన మోజెస్ అనే విద్యార్థి అంతర్జాతీయ స్థాయి ఫ్యాషన్ షో లో పాల్గొని అవార్డు సాధించడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తమ వర్శిటీలో ఉన్న స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) ద్వారా పలు రకాల క్లబ్ ల ద్వారా విద్యార్దులను వారికి ఆసక్తి ఉన్న రంగంలో విశిష్టమైన నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా సాక్ విభాగానికి చెందిన విద్యార్దులు ఆయా గ్రామాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ది సంక్షేమ విబాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొని విద్యార్థి మోజెస్‌ను అభినందించారు.

## గాంధీ నగర్ సుందరయ్య కాలనీలో సమస్యలు పరిష్కరించండి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ గోపాల్ రావు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : సిపిఎం ప్రజా చైతన్య యాత్ర రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పిడుగురాళ్ల పట్టణంలోని గాంధీ నగర్ , సుందరయ్య కాలనీలో సిపిఎం బృందం పర్యటించి అనేక సమస్యలను గుర్తించింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ గాంధీ నగర్ లో గంటేలపల్లి అమరేశ్వర రావుకు కరెంట్ బిల్లు ఎస్సీ కేటగిరీ కింద నమోదైనప్పటికీ రూ. 73, 125 రూపాయలు కరెంటు బిల్లు వచ్చిందని బిల్లు కట్టలేక పేదకుటుంబానికి చెందిన ఆయన ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా రేషన్ బియ్యం సరిగా అవ్వట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సుందరయ్య కాలనీలో వీధిలైట్లు, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రేషన్ బియ్యం 13వ తేదీ వచ్చినప్పటికీ ,ఇప్పటివరకు ఇవ్వలేదని ,ఇవ్వమని ప్రజలు అడిగితే నీదిక్కున్న వాళ్ళకి చెప్పమని చెప్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కరెంటు మెయిన్ స్తంభాలు ఇండ్ల పైన ఉండటం వలన ఇబ్బందులు పడుతున్నారని, కరెంటు మెయిన్ స్తంభాన్ని వేరేచోటకు తొలగించాలని వారు తెలియజేశారు. ఇంటి పట్టా రాని వారికి పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో కాలనీవాసులు సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, కాలనీవాసులు గోవిందు, మస్తాన్వలి,షేక్ సైదా ,వెంకటరత్నం,షేక్ సిలార్, భూలక్ష్మి ,భీబిలి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో జాతీయ 'పై' దినోత్సవ వేడుకలు




నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలోని పెద్దవరం గ్రామం లోని పాఠశాలలో ఒకరోజు ముందుగా గురువారం జాతీయ 'పై' దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ గణిత ప్రేమికులు ఇష్టంగా జరుపుకునే పండుగలలో 'జూ' దినోత్సవం ఒకటి అని, జూ విలువ షుమారు 3.14 గుర్తుగా ప్రతి సంవత్సరం మార్చి 14 న జాతీయ 'పై' దినోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. ఇది ఏదేని వృత్తము యొక్క చాపము మరియు దాని వ్యాసముల నిష్పత్తిని తెలియజేస్తుందని వివరించారు. ' పై' డే మొదట 1988 లో జరిపారని, 2009లో నేషనల్ 'పై' డే గా ప్రకటించారని, 2015 లో ఈ రోజును సూపర్ 'పై' డే గా జరుపుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. పై విలువను నాలుగు దశాంశ స్థానాల వరకు 3.1416 ను అనేక రకాలుగా ప్రదర్శించారు. పిల్లలకు స్వీట్స్ పంచారు. 'పై' విలువను yes, I like a number సెంటెన్స్ లోని అక్షరాల ఆధారంగా గుర్తుంచుకోవాలి అని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ

### -అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు



ఈపూరు మేజర్ న్యూస్ :- విద్యార్థులంతా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరై మంచి ఫలితాలను సాధించి, పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు అన్నారు. మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హాట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీపీ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలకు కృషి చేస్తుందని అన్నారు.ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.అనంతరం మాజీ సర్పంచి గంగవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని నేటి సమాజంలో చదువుకున్నవారికే గౌరవం గుర్తింపు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ రాజ్ సభ్యులు రత్నరాజ్ మనోహర్ సునీల్ వెంకట్రావు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ బిల్లులో బీసీ మహిళా కోటా ఎంత: కుమ్మర క్రాంతికుమార్



గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్: పార్లమెంట్, అసెంబ్లీ చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు అనేది అగ్రకుల మహిళా రాజకీయ న్యాయకత్వం కోసమే కానీ అన్నీ వర్గాల మహిళల న్యాయకత్వం కోసం కాదని ఏపీ బీసీ సంక్షేమ శాఖ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువజన విభాగం అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన గుంటూరులో మీడియాతో మాట్లాడారు.బీసీలకు రావాల్సిన సీట్లు ఓసీ మహిళలు ఆక్రమిస్తారనే విషయాన్నీ సమాజానికి వివరంగా చెప్పాల్సిన బాధ్యత అనేది బీసీలు, సామాజిక న్యాయం కోరే, మహిళా సాధికారిత కోరే ప్రతి ఒక్కరి మీద ఉందని తెలియజేసారు.ఈ 33 శాతం రిజర్వేషన్‌లో మరలా మీరు,మీ సతీమణులే ఉంటారన్నారు.మొదటగా ఈ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ములాయంసింగ్ యాదవ్ తీవ్రంగా వ్యతిరేకించారన్నారు..50 శాతం రిజర్వేషన్ వలన బీసీలు ఎక్కువ గా లబ్ధీపొందుతారన్నారు. ములాయంసింగ్ యాదవ్ మహిళలు చట్టసభల్లో ఎక్కువగా ఉండాలంటే 50 శాతం రిజర్వేషన్ ఉండాలి అనేవారు.ఈ బిల్లు ను ఇండియా కూటమి వ్యతిరేకిస్తున్నదన్నారు.రాష్ట్ర బిజెపి నేతలు పాల ప్యాకెట్స్ పట్టుకొని మోడీకి అభిషేకాలు చేయడానికి మాత్రమే పనికొస్తారు అనిఅన్నారు.అలాగే ఓబీసీ లకు మూడవ వంతు కోటా లేని మహిళా బిల్లు అసంపూర్ణమే,దేశంలో తక్షణం కుల జన గణన చేయాల్సిందే, బడ్జెట్ లో కేవలం 5 శాతం మీద మాత్రమే ఓబీసీ లకు నియంత్రణ ఉంటుంది.ఇది నిజంగా ఘోర అవమానమే అన్నారు.దేశంలో ఎంత మంది దళితులు, ఆదివాసీలు ఓబీసీ లు ఉన్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదని దానికి సమాధానమే కుల జన గణన అని స్పష్టం చేశారన్నారు. వెంటనే కుల జన గణన చేసి డేటా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చెప్పడతామని క్రాంతి కుమార్ హెచ్చరించారు.

## శాసనమండలిలో వైద్యమిత్రాల సమస్యలను ప్రస్తావించినందుకు ధన్యవాదాలు

### : రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి



వినుకొండ, మేజర్ న్యూస్ : శాసనమండలిలో వైద్య మిత్రల గురించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు ఈరోజు మాట్లాడటం జరిగింది వారికి ముందుగా రాష్ట్రంలో ని వైద్య మిత్రాలందరి తరపున ధన్యవాదములు తెలుపుతున్నాను. అదే విధంగా వారు మాట్లాడేటప్పుడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ శాసనమండలిలో ఉండటం ప్రభుత్వం దృష్టికి వెళ్ళటం ఒక మంచి పరిణామం కాబట్టి ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పని చేస్తున్నా వైద్య మిత్రాల గురించి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎంతో చక్కగా వివరించారు ఎన్టీఆర్ వైద్య మిత్రల గురించివారు మాట్లాడుతూ ఆరోగ్య బీమా విధానంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్య మిత్రాలను కొనసాగించాలని 17 సంవత్సరాల సర్వీసును గుర్తిస్తూ కాంట్రాక్టు విధానంలో మార్చాలని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడటం హర్షించ తగ్గ విషయమని ఆంధ్ర ప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వం వెంటనే అన్ని విధాల సహకరించి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంక్షేమ పథకాలు కూడా అమలు చేయాలని ఒక పత్రికా ప్రకటనలో కోరారు

## ఎం ఈ ఓ -2 ల పిఎఫ్ జెడ్.పి.పి.ఎఫ్ లో జమ చేయండి



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లాలోని పనిచేయుచున్న మండల విద్యాశాఖాధికారులు-2లకు జీతము నుండి మినహాయించిన భవిష్యనిధి చందా జెడ్.పి.పి.ఎఫ్ నందు జమకావడం లేదని ఆంధ్రప్రదేశ్ మండల జిల్లా పరిషత్ ముఖ్య విద్యాశాఖాధికారుల సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కార్యానిర్వహణా ధికారి, గుంటూరు జ్యోతిబసును కలిసి వినతి పత్రం సమర్పించినారు. ఈ సందర్భముగా ఆంధ్రప్రదేశ్ మండల విద్యాశాఖాధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్. సుబ్బారావు మాట్లడుతూ మండల విద్యశాఖాధికారులు-2 ది.19-06-2023 నుండి పనిచేయుచున్నారని వారికి ఇంతవరకు వారి జెడ్.పి.పి.ఎఫ్ ఖాతాలకు భవిష్యనిధి జమకావడం లేదన్నారు. పలు సందర్భాలలో పలువురు అధికార్ల దృష్టికి తీసుకోని పోవడం జరిగినదన్నారు. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదని, త్వరలో పలువురు మండల విద్యాశాఖాధికారులు పదవీ విరమణ చేయునున్నరని వారు తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యానిర్వహణా ధికారి, గుంటూరు జ్యోతిబసు మాట్లాడుతూ సమస్యను త్వరలో పరిష్కారించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, శంకర రాజు, నాగేంద్రమ్మ, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవాలా నిజాయితీ




పెదకాకాని మేజర్ న్యూస్:- ఆటోలో పోగొట్టుకున్న విలువైన వస్తువులను తిరిగి వస్తువులను ఆటోవాలా అందజేసిన వివరాలు. పెదకాకానికి చెందిన లింగంగుంట సుబ్బారావు తన ఆటోలో కార్తికేయ హోటల్ వద్ద కడపకు చెందిన విశ్వనాథరెడ్డి గురువారం ఉదయం ఆటో ఎక్కి బైపాస్ వద్ద తన బ్యాగును ఆటోలో మర్చి పోయాడు. కొంతసేపు తర్వాత ఆటోవాలా బ్యాగును తీసి చూడగా దానిలో ల్యాప్టాప్, ఏటీఎం కార్డులు, డ్రైవింగ్ లైసెన్సు, దుస్తులు, కీస్ ఉన్నాయి. ఫోన్ నెంబర్ సాయంతో పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి బ్యాగును అందజేసి తన నిజాయితీ నిరూపించుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు ఆటో సుబ్బారావుకు అభినందనలు తెలిపారు.

# మంగళగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**త్వరలోనే ఇళ్ల పట్టాల పంపిణీ.**
**ప్రముఖ దేవాలయాల తరహాలో లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి.**
**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్ సిద్ధం.**
**మంగళగిరిలో శ్రీ సన్ ఫ్లవర్ హ్యాండ్ లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్**





మంగళగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం వీజే కాలేజీ వద్ద బైపాస్ సర్వీస్ రోడ్డులో టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సన్ ఫ్లవర్ హ్యాండ్ లూమ్స్ షోరూమ్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సన్ ఫ్లర్ హ్యాండ్ లూమ్స్ ను రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి చేనేత చీరను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ, చెరువు, కొండ పోరంబోకు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసముంటున్న వారికి పట్టాల పంపిణీ కసరత్తు ప్రారంభమైంది. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. కార్పోరేట్ హాస్పిటల్ కు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తాం. ఇప్పటికే డిజైన్లు ఖరారయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్ సిద్ధమైంది. మే నెల నుంచి పనులు ప్రారంభిస్తాం. ఏడాదిన్నరలో పూర్తిచేస్తాం. వాటర్ పైప్ లైన్, అండర్ గ్రౌండ్ గ్యాస్, పవర్ తో పాటు పార్కులు, కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాం. ఇప్పటికే ఎస్ఎల్ఎన్ పార్కు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మంగళగిరిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రాజధాని అమరావతి నుంచి రోడ్ నెం.13,15ను మంగళగిరికి అనుసంధానించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రముఖ దేవాలయాల తరహాలో మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానికిదేవి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులపై బాలికలకు అవగాహన కార్యక్రమం



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల న్యాయ సేవ సాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి వి విజయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థులకు పెన్నులు పరీక్షా ప్యాడ్ స్కేల్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ బాలి సైదా, ప్యానల్ లాయర్ బిఎల్ కోటేశ్వరరావు, వెంకట శివ పారా లీగల్ వాలంటీర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ వి ఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణ ఎంపికలు



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : ఇన్ఫోసిస్ ప్రాంగణ ఎంపికలో 36 మంది ఆర్.వి.ఆర్ అండ్ జె.సి.ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలుప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో తమ కళాశాలలోని 36 మంది విద్యార్థులకు రూ. 3.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు లభించడం ఆనందదాయకమని, ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని ప్రకటన ద్వారా వారు తమ హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను గురువారం కళాశాల సిబ్బంది అభినందించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల అకడమిక్ అండ్ ఆర్,డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె.సురేష్ బాబు తదితరులు అభినందించారు.

## ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ



వినుకొండ మేజర్ న్యూస్:- పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం "మహాత్మా గాంధీ "గ్రామీణ "జాతీయ ఉపాధి హామీ పథకం" సామాజిక తనిఖీ16వ విడత ప్రజావేదికను నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో భాగంగా మండలంలో 26 గ్రామ పంచాయతీలలో నిర్వహించినటువంటి పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ నివేదికను ఆయా గ్రామాలకు చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహించినటువంటి యొక్క పనులకు సంబంధించినటువంటి సామాజిక నివేదికను ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ సిద్ధ లింగమూర్తి హాజరై చదివి వినిపించారు. 26 గ్రామపంచాయతీల సోషల్ ఆడిట్ బృందం తీసుకొచ్చినటువంటి అంశాలను పరిశీలించి ఉపాధి సిబ్బంది తోటి వాటి మీద నిర్ణయాలు తీసుకోవడం జరిగినది వీటిల్లో పెనాల్టీలు కింద రూ 48000అమౌంటు విధించడం జరిగిందని రికవరీ రూ 400858విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి ధ్వజస్తంభ దాత



బొల్లాపల్లి మేజర్ న్యూస్ పేరూరుపాడు గ్రామంలో త్వరలో నూతనంగా నిర్మించనున్న రామాలయానికి ధ్వజస్తంభం మరియు దానికి అయ్యే తొడుగుని వారి తండ్రి కాట్ల చిన్నపుల్లయ్య జ్ఞాపకార్థంగా అందిస్తున్న కాట్ల సుబ్బయ్య తెలిపారు ఈ సందర్భంగా రామాలయం గుడి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి కమిటీ సభ్యులు వారిని ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 10 విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించిన ఎస్ టి యు

గుంటూరు మేజర్ న్యూస్: ఎస్ టియు నగర శాఖ గుంటూరు, బిఆర్ అకాడమీ డైరెక్టర్ రావి భువనేశ్వరి వారి ఆధ్వర్యంలో గురువారం నాటికి మూడు వేల మందికి పైగా మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్స్,ఎయిడెడ్ హై స్కూల్స్, గుంటూరు వివిధ మండలాలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పబ్లిక్ పరీక్షకు అవసరం అయ్యే ఎగ్జామినేషన్ ప్యాడ్ ను ఇప్పటి వరకు 3000 వేల మందికి పైగా అందజేయటం జరిగింది.ఈ ముగింపు కార్యక్రమం సెయింట్ ఇగ్నీషియస్ గర్ల్స్ హై స్కూల్ అరండల్ పేట నందు ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు గుంటూరు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకయ్య, యు మహంకాళ రావు,నగర ఆర్థిక కార్యదర్శి సిహెచ్ జై సుందర్ కుమార్, సెయింట్ ఇగ్నేషియా గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మరియా రాణి , ఏ ఎన్ యు ప్రొఫెసర్ డి. కొండల రావు, ఎయిడెడ్ హిందీ ఉపాధ్యాయులు షేక్ షావలి మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయులు కే.లీల కోటేశ్వరరావు, బి మధు, పి లక్ష్మీనారాయణ, పి మహేష్,ఏ సురేష్,బిఆర్ అకాడమీ స్టాఫ్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ బావిరిశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో నిత్య అవసర సరుకులు పంపిణీ

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**

గుంటూరు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ( రీజనల్ చైర్మన్) బావిరిశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకల రామకృష్ణ పులికొండ శ్రీనివాసరావు గుంటూరు వాసవి క్లబ్ కు వేంచేస్తున్న సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అని అన్నారు.అందులో భాగంగా ఈరోజు బావిరిశెట్టి శ్రీదేవి నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ కార్యక్రమం చేయటం జరిగిందని అని అన్నారు. అంతేకాకుండా వాసవి క్లబ్ చేసే సేవలు విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బావిరిశెట్టి శ్రీదేవి ,సంతోష్, వాసవి క్లబ్ సభ్యులు తదిపరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి - షేక్ ఫారుక్

మాచర్ల, మేజర్ న్యూస్ :నేడు అనగా మార్చి 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లుగా మాచర్ల జనసేన నాయకులు షేక్ ఫారూఖ్ అన్నారు. ఈ వేడుకను విజయవంతం చేయడానికి ప్రతి జనసైనికుడు, కూటమి సభ్యుడు తమ వంతు బాధ్యతగా తీసుకుని పాల్గొనాలని ఆయన కోరారు. జనసేన పార్టీ స్థాపనతో రాజకీయాల్లో కొత్త మార్పు ప్రారంభమైందని, ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించుకోవాలని ఫారూఖ్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త పాటుపడాలని, జనసేన ఆవిర్భావ దినోత్సవం పార్టీ బలాన్ని ప్రదర్శించే వేదికగా నిలవాలని ఆయన తెలిపారు. అంతేగాక, మాచర్ల నుంచి పెద్ద సంఖ్యలో జనసైనికులు ఈ వేడుకకు హాజరై పార్టీ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఫారూఖ్ పిలుపునిచ్చారు.

## ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంఖు స్థాపన

**పాల్గొన్న ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**




**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** స్థానిక డా.కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణం నందు మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు లు గురువారం శంఖు స్థాపన చేశారు. ఖేలో ఇండియా పథకంలో భాగంగా రూ.4.50 లక్షలతో నిర్మించనున్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ జిల్లాలో క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎంపీ, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్.ఈ సుబ్బారాయుడు, తహశీల్దార్ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరుపాడులో రామాలయానికి శంకుస్థాపన



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని పేరూరుపాడు గ్రామంలో రామాలయానికి శంకుస్థాపన చేశారు. వందల యాలనాటి ఆలయం ప్రస్తుతం పాడుబడిపోవడం నిత్య పూజలు అందుకుంటున్నప్పటికీ సరైన వసతులు లేక ఆలయం మరమ్మత్తులకు నోచుకుంది. ఇందులో భాగంగా గ్రామ పెద్దలు సహకారంతో రామాలయ నిర్మాణం తలపెట్టగా పెద్దలు ప్రతి ఒక్కరు కాయ కొట్టి శంకుస్థాపన లో పాల్గొన్నారు. పెద్దల సహకారంతో నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి దాతల సాయం కోరగా గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు కాట్ల సుబ్బయ్య దేవాలయానికి ముందు ప్రతిష్టించనున్న ధ్వజ స్తంభ%శీ% ఇచ్చేందుకు ముందుకు రాగా, రామాలయం కమిటీ సభ్యులు ఆయనను దృశ్యాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు , టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం : పల్నాడు జిల్లా డిఇఓ ఎల్. చంద్రకళ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఈనెల 17వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ తెలిపారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలోని 463 పాఠశాలల నుంచి 26,497 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, అందులో 13,415 బాలురు, 13,042 బాలికలు ఉన్నారని అన్నారు. జిల్లాలో మొత్తం 128 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, అందులో 60 ప్రభుత్వ, 68 ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. పరీక్షా కేంద్రాలలో కనీస వసతులైన మంచినీళ్లు, కరెంటు, బాత్ రూమ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా, ప్రాథమిక చికిత్స అందించే నిమిత్తం పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం లను ఏర్పాటు చేస్తున్నామని, ఓ ఆర్ ఎస్ లు, మెడిసిన్స్ అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ నెంబర్ కు వాట్స్ అప్ చేసి 9552300009 హాల్ టికెట్లను ఇంట్లో ఉండే డౌన్లోడ్ చేసుకునే సదుపాయం కల్పించామన్నారు. ఒక గంట ముందే పరీక్షా కేంద్రం వద్దకు విద్యార్థులు చేరుకోవాలని, తద్వారా వారికి ఎటువంటి ఆందోళన ఉండదని సూచించారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను చూపించి ఫ్రీగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసే సదుపాయాన్ని కూడా కల్పించామని తెలియజేశారు. జిల్లాలో మొత్తం ఆరు సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయని, ఆ పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అదేవిధంగా, జిల్లాలో ఓపెన్ ఎస్ఎస్ఎస్సి పరీక్షల కోసం 27 సెంటర్లలో, 1200 మంది విద్యార్థులు రాస్తున్నారని తెలిపారు. మొత్తం 6 ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఓపెన్ టెన్త్ ఎగ్జామ్స్ సెంటర్లలో ఇద్దరు స్క్వాడ్లు, 1650 మంది ఇన్విజిలేటర్స్ ను నియమించినట్లు తెలియజేశారు. పరీక్ష విధానాన్ని పరిశీలించేందుకు 280 మంది చీఫ్ సూపరింటెండెన్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఉన్నారన్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అతనికి సమాచారం కావాలని భావించిన పక్షంలో ఎస్ఎస్ఎస్సి కంట్రోల్ రూమ్ నెంబర్ 8341135357 కు ఫోన్ చేసి తెలుసుకునే సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా 10 వ తరగతి పరీక్షలు రాయాలని కోరారు.

# కిడ్నీ సమస్యలపై అవగాహన



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా నరసరావుపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న డయాలసిస్ క్లినిక్ యూనిట్ వద్ద గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపోలో డయాలసిస్ క్లినిక్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మూత్రపిండ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి ముందస్తు పరీక్షలు చాలా అవసరమని అన్నారు. కిడ్నీ ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామన్నారు . ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా, వేలాది మందికి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, స్క్రీనింగ్‌లు అందించగలిగామని అన్నారు. అపోలో డయాలసిస్ క్లినిక్స్ దేశవ్యాప్తంగా నాణ్యమైన డయాలసిస్ సేవలను అందించడంతో పాటు, మూత్రపిండాల ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలు, కార్యకలాపాలు మరియు వ్యాపార అభివృద్ధి మేనేజర్ వంటిపల్లి మధు కిరణ్ , డయాలసిస్ క్లినిక్ మేనేజర్ పాల్గొన్నారు.

## విదేశీ పర్యటనలో డా॥ చదలవాడ అరవింద బాబు కుటుంబం

**నియోజకవర్గాన్ని , కుటుంబాన్ని రెండు కళ్లుగా చూసుకుంటున్న వైనం**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** బినరసరావుపేట శాసనసభ్యులు డా??చదలవాడ అరవింద బాబు విదేశీ పర్యటనలో ఆయన సతీమణితో సరదాగా గడిపారు.ఒక వైపు నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి విదేశీ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతూనే మరోవైపు ఆయనలో సగభాగమైన ఆయన సతీమణితో కూడా విదేశాలలో సరదాగా గడిపారు.కుటుంబం నియోజకవర్గం రెండు కళ్ళు లాగా ఆయన వ్యవహరించడాన్ని రాజకీయ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది. అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి. సెల్ : 9959426987
ఆర్.ధాపుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి. సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్. సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్. సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు. సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్. సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్. సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్. సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్. సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్. సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు. సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్. సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్. సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్. సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్. సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్. సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్. సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్. సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్. సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్. సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్. సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్. సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్. సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్. సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్. సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్. సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్. సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్. సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్. సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్. సెల్ : 8019199991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.